

ప్రజా సమస్యల పరిష్కారంలో

# పత్రికల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

**నినాదం పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**కల్వకుర్తి, జనవరి 19 (నినాదం)**

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు ఒక బలమైన వారధిగా నిలవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్లో నినాదం దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగు స్తంభమైన పత్రిక రంగం పటిష్టంగా ఉన్నప్పుడే సమాజం ప్రతిపదంలో ప్రయాణిస్తుంది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు చొరవ చూపాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, క్షేత్ర స్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ పాలకులను అప్రమత్తం చేయడంలో పత్రికల పాత్ర అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమాకాంత్, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మగొని రవి గౌడ్,ఆరీఫ్, మాజీ కోఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, జనవరి 19 (నినాదం):**

గోదావరిఖనిలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్‌ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నినాదం కొన్ని సంవత్సరాలుగా సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ.. సమగ్రంగా వార్తలను ప్రజలకు చేరవేస్తోందని, అసలైన, నిఖార్సయిన వార్తలతో రాణించడం అద్భుతమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన పంథాను కొనసాగిస్తూ ప్రజల్లో చిరకాలంగా నిలిచి పోయిందన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నినాదం గోదావరిఖని ఆర్సి మామిడి అశోక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి,నూనె కొమురయ్య, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి,నాయకులు గోపు ఐలయ్య యాదవ్, , పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి,కొంకటి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన పలు పార్టీల నేతలు.. పత్రిక యాజమాన్యానికి, పత్రిక కోదాడ ఇంచార్జ్ కొలిచలం నరేష్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను అనంతగిరి మండలంలో పలు పార్టీల నేతలు సోమవారం ఆవిష్కరించారు. గత కొంతకాలంగా పత్రిక యాడ్స్ విభాగానికి సహాయ సహకారాలు అందిస్తూ పత్రిక ఔన్నత్యానికి నేతలు చాలా ద్రోహదపడుతున్నారు... పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాల సాధించాలని పత్రిక యాజమాన్యానికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**కోదాడ,జనవరి19(నినాదం):**

















### నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షం

**కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**

నినాదం దినపత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నినాదం పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ నికార్సైన జర్నలిజంతో నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతున్న నినాదం పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి రిపోర్టులకు అభినందనలు తెలియజేశారు.

### సమస్యలపై నినాదం అక్షర పోరాటం

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి**

నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగించడం అభినందనీయం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు...అభాగ్యులను నినాదం పత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చి అక్షర రూపంలో వారికి బాసటగా నిలబడిందన్నారు.

### నూతన ఒరవడికి నాంది నినాదం

**బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్**

నూతన ఒరవడి సృష్టిస్తూ ,పాఠకులకు అర్థమయ్యే విధంగా వార్తలుఅందిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న నినాదం పత్రిక భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను బొజ్జగూడెం తండా గ్రామంలో ఆయన ఆవిష్కరించారు.

### అయ్యప్ప ఆశీస్సులు నినాదం పత్రిక పై ఎల్లప్పుడూ ఉండాలి

**హరిహర పుత్ర అయ్యప్ప ట్రస్ట్ దేవాలయ చైర్మన్ కొండపల్లి వాసు**

ప్రజల మన్ననలు పొందుతూన్న నినాదం దినపత్రిక పై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ఆకాంక్షించారు. నినాదం పత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ట్రస్టు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. భవిష్యత్తులో పత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

### వాస్తవాలను ప్రజలకు చేరవేసేదే నినాదం

**ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్,రఘు, వీరయ్య గౌడ్**

ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వినిపించే గొంతుక నినాదం పత్రిక అని అనంతగిరి మండలం ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్, ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ సోషల్ మీడియా సభ్యులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు అన్నారు. నినాదం పత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.

### అనుక్షణం నినాదం ప్రజల పక్షం...

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మర్రి సంతోష్, గాదే రామారావు**

అనుక్షణం నినాదం దినపత్రిక ప్రజల పక్షంగా నిలుస్తుందని కాంగ్రెస్ యువ నాయకులు మర్రి సంతోష్, గాదె రామారావు లు అన్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో శనివారం నినాదం దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ వారు ఆవిష్కరించారు.

### మంచి పత్రికను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు

**పాలవరం సర్పంచ్ నరేష్ గౌడ్**

నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఇదే స్పూర్తిని కొనసాగించాలని మట్టపల్లి నరేష్ గౌడ్ అన్నారు. అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు... ఈ కార్యక్రమంలో అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### నిజాలు నిర్భయంగా రాయడంలో నినాదం ముందంజ...

**బిజెపి మండల అధ్యక్షులు సతీష్...**

నిజాలు నిర్భయంగా రాయడంలో నినాదం ముందుంటుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ అన్నారు. నినాదం దినపత్రిక 2026 క్యాలెండర్ ఆయన ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.. యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

---

# ఉన్నతాధికారం.. ఫలితం అంధకారం



**30 ఏళ్లు పబ్లిక్ సర్వీస్ లో ఉండే ఐఏఎస్ లు ఐదేళ్లు అధికారంలో ఉండే అమాత్యుల ముందు ఎందుకు మోకరిల్లుతున్నారు ? సివిల్ సర్వెంట్లుగా విధుల్లో చేరి ఖద్దర్ ముందు ఎందుకు అనుచితంగా వ్యవహరిస్తున్నారు.? ప్రభుత్వాలతో కలిసి పనిచేయడానికి కాంప్రమైజ్ అవడానికి మధ్య తేడాను చెరిపేస్తున్నారు. పొలిటిషన్ల పల్లకి మోస్తూ ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేస్తున్నారు. పది ఏళ్ల కేసీఆర్ పరిపాలన పేరున్న కలెక్టర్లను అవినీతి రొంపిలోకి దించింది. పబ్లిక్ ఆఫీసర్లుగా పేరున్న స్మితా సబర్వాల్ లాంటి కలెక్టర్ల కు అవినీతి మరకలు అంటించారు. లక్షలాదిమంది విద్యావంతులను జల్లెడ పట్టి కలెక్టర్లను ఉత్పత్తి చేసే యూపీఎస్సీ ఉగ్గుపాలతో కాంప్రమైజ్ నేర్పి పంపిస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 2018, నుంచి 2024 వరకు వచ్చిన కలెక్టర్లు కూడా దిగజారుడుతనం ప్రదర్శించడం ఆందోళన కలిగించే అంశం.. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పనిచేస్తున్న ఐఏఎస్ లందరినీ ఒక ఘాటి న కట్టలేము. ఆటిట్యూడ్ ఉన్న కలెక్టర్లు మనసు చంపుకోలేక మంత్రులు పెట్టే ఆంక్షల కు జిల్లాల్లో ఫిట్ కాలేక పోతున్న నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 180మంది . కలెక్టర్లు పనిచేస్తున్నారు. కన్ఫర్డ్ కలెక్టర్ల అంశం పక్కన పెడితే.. గ్రూప్1 అధికారులు కూడ కాంప్రమైజ్ పద్ధతిలో పని చేయడం ప్రజా ప్రయోజనానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ఇందులో జగిత్యాల జిల్లా ఒకటి.**

**- జగిత్యాల ప్రతినిధి జనవరి 16 నినాదం**

- పట్టు తప్పిన జిల్లా ప్రభుత్వ శాఖలు
- పర్యవేక్షణ లేని మున్సిపాలిటీలు
- ఇష్టానుసారంగా కబ్జాలు. నిర్మాణాలు
- రెచ్చిపోతున్న ఇసుక మట్టి మాఫియా
- ఫలితం ఇవ్వని 16 నెలల కలెక్టర్ పాలన




2024 జూన్ 06న బాధ్యతలు చేపట్టిన స్థానిక కలెక్టర్ సైతం పైన తెలిపిన ఆరోపణలే ఎదుర్కొంటున్నారు. ఆయన16 నెలల పదవీకాలంలో జిల్లా ప్రజలకు పెద్దగా ఒరిగిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారనే అభిప్రాయాలు ఉన్నాయి. జగిత్యాల వ్యవసాయ ఆధారిత జిల్లా రైతులు వ్యవసాయ కూలీలు నిత్యం అనేక సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. విధానపరమైన రెవెన్యూ సమస్యలు పరిష్కారం కాకపోయినా చిన్నాచిత్తక సమస్యలు సైతం పట్టించుకోలేని దుస్థితి నెలకొంది. జిల్లా అధికార యంత్రాంగంపై పట్టు కోల్పోవడమే కాకుండా కనీసం ఆదేశాలు పాటించలేని పరిస్థితి నెలకొంది.. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో ఓ మాజీ కౌన్సిలర్ గడిచిన 10 నెలల్లో దాదాపు 20 నుంచి 60 వరకు సాధారణ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రాలు సమర్పించారు. వినతిపత్రంలో పొందుపరిచిన సమస్యలు కేవలం ఆదేశాలతో పరిష్కారం చూపే విధంగా ఉన్న పరిష్కారానికి నోచుకోలేదు. జిల్లా కేంద్రంలో ఉన్న గ్రేడ్ వన్ మున్సిపాలిటీ కి సంబంధించిన ఫుట్పాత్ కబ్జాలు, డిజిల్ కుంభకోణం, పారిశుద్ధ్య లోపం, విహారం చేస్తున్న గజ్జి కుక్కలు కనబడకుండా పోయిన మున్సిపల్ వాహనాల సమస్యల కు పరిష్కారం దొరకలేదు. . రైతు బజారు, మటన్ మార్కెట్, రైతులు రోడ్డు ఇరువైపులా కూరగాయలు అమ్ముకోవడం రైతు బజార్లో దళారులు ఇలాంటి మున్సిపల్ కమిషనర్ స్థాయి సమస్యల పై ఇచ్చిన వినతి పత్రం చెత్తబుట్టలోకి చేరింది. కుర్చీ వెనుక జాతీయ జెండా విశేషమైన అధికారాలు ఉండగా ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.? ఎవరితో కాంప్రమైజ్ అవుతున్నారు. ప్రజా ప్రయోజనాలను ఎందుకు గాలి వదిలేస్తున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి . కలెక్టర్ అంటే సుప్రీమ్ ఆఫ్ ద డిస్టిక్. సాయంత్రం పూట ఛాంబర్ కు వచ్చే పైరవీకారులకు ఆతిథ్యం ఎందుకు దొరుకుతుంది. తెల్ల కాగితం మీద ఫిర్యాదు రాసుకొని ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే సామాన్యుల సమస్యలు ఎందుకు చెత్త బుట్ట దాఖలవుతున్నాయి.ఇవి జిల్లా ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు? కలెక్టర్ అధికారాలను జిల్లా మంత్రి కట్టడి చేస్తున్నారా..? జిల్లాలోని ఓ ఫిరాయింపు ఎమ్మెల్యే సీఎంవో కార్యాలయం నుంచి ఆదేశాలు ఇప్పిస్తూ కలెక్టర్ అధికారాలను కట్టడి చేస్తున్నారనే ప్రచారం ఉంది. ఐదేళ్లు పదవిలో ఉండే ప్రజా ప్రతినిధులకు వంత పాడితే 30 ఏళ్ల సర్వీస్ మీద ప్రభావం చూపుతుందనే విషయం తెలియకపోవడం అనేది ఉండదు. కనీసం కలెక్టరేట్ వర్గాలతో కలిసి పనిచేయరనే అపవాదు డే వన్ నుంచి ఉంది. నమస్కారానికి ప్రతి నమస్కారం పెట్టరనే ప్రధాన విమర్శ కూడా ఉంది. అనేక సందర్భాల్లో కలెక్టరేట్ వర్గాలే బహిరంగంగా చర్చించుకుంటున్నాయి.

**కత్తెర కాన్పులు.. నకిలీ వైద్యులు**

జిల్లా వైద్యరంగం పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాసుపత్రులు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఆసుపత్రి వర్గాలు సమయపాలన పాటించడం లేదు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు మృగ్యమయ్యాయి. ప్రైవేట్ ఆస్పత్రులు నిరుపేద రోగుల నెత్తిమీద కరాల నృత్యం చేస్తున్నాయి. నకిలీ ఆసుపత్రులు, డాక్టర్లు జిల్లా కేంద్రంలో ఆసుపత్రులు తెరుస్తున్నారు. అనేక సందర్భాల్లో ఈ సమస్యలను పత్రికల ముఖంగా ఉతంకించిన వైద్యశాఖ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు గణనీయంగా తగ్గిపోయాయి. ప్రైవేట్ ఆస్పత్రులు కత్తెర కాన్పుల్లో మునిగి తేలుతున్నాయి. డయాగ్నస్ సెంటర్లు న్యూరో ఆస్పత్రులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. పర్యవేక్షణ పరిశీలన లేక నిరుపేదలకు నిత్య నరకం చూపిస్తున్నాయి.

**ప్రభుత్వ విద్యాసంస్థలపై పర్యవేక్షణ కరువు**

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా? సాంఘిక సంక్షేమ హాస్టల్లో తరచూ ఫుడ్ పాయిజన్ కేసులు ఎందుకు నమోదు అయ్యాయి. సంఘటన జరిగినప్పుడు కంటి తుడుపు చర్యలె తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు పాము కాటు విద్యుత్ శాఖలు అనేక సంఘటన చోటుచేసుకున్నాయి. మెనూ పాటించడంలో వార్డెన్లు వాడుతున్న దొంగాటను అరికట్టలేకపోయారు. కనీసం నెలకు ఒక రోజైనా పర్యవేక్షణ చేస్తే నిరుపేద విద్యార్థులకు మేలు జరుగుతుందని. ఈ దిశగా గడిచిన 16 నెలల్లో ఒకటి రెండు సార్లు మినహాయిస్తే అటువైపు చూసిన దాఖలాలు లేవని సామాజికవేత్తలు చెప్తున్నారు.

**అవినీతిలో మునిగిన నీటిపారుదలశాఖ**

నీటిపారుదల శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ శాఖ ఎప్పుడు గాఢ నిద్రలో ఉన్నట్టు నటిస్తుంది. జరుగుతున్న కబ్జాలు లత్కోరు పనులన్నింటిపై చేయి సాపుతుంది. సరి చేయాల్సిన బాధ్యత కలెక్టర్ దే. విశేషమైన అధికారం కాంప్రమైజ్ బాటలో నడుస్తుంది. జిల్లా చుట్టుపక్కల ఉన్న చెరువులు కుంటలు ఆక్రమణ గురయ్యాయి. ఎఫ్టిఎల్లో ఇండ్ల నిర్మాణం జరిగిన మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు ప్రసారమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ శాఖపై కలెక్టర్ గారికి ఎందుకింత ప్రేమను అర్థం కాని పరిస్థితి అనే విమర్శలు ఉన్నాయి.

**ఖనిజ సంపదలూటీ...**

జిల్లా చుట్టుపక్కల గల గుట్టలు రాత్రికి రాత్రి మాయమవుతున్నాయి. అనుమతి లేని క్వారీలను అడ్డుకునే నాథుడు లేడు. ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. జగిత్యాల నియోజకవర్గం కు ప్రభుత్వం విడుదల చేసిన కోట్ల నిధుల తొ జరుగుతున్న పనులకు గుట్టల నుంచి అక్రమంగా మొరం తీసి బిల్లులు ఎమ్మెల్యే బినామీల జేబులు నింపుతున్నారు.

**మహిళా ఉద్యోగులకు సెక్సువల్ వేధింపులు...**
**నాలుగు కేసులు నమోదు.**

గడిచిన 16 నెలల్లో ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. బయటికి చెప్పుకోలేక కొంతమంది మహిళా ఉద్యోగులు లోపలే కుమిలిపోతున్నారు. భరించలేక బయటపడిన నాల్గు కేసుల్లో రెండు కేసులకు ఇప్పటివరకు పురోగతి లేదు. పెగడపల్లి తాసిల్దార్ ను సస్పెండ్ చేయగా, పౌరసరాపరాల శాఖలో అటెండర్ సస్పెండ్ అయ్యారు. పరిశ్రమ శాఖలో నమోదైన కేసు ఇప్పటికీ పురోగతి లేదు. జిల్లా మహిళా సంక్షేమ శాఖలో నమోదైన వేధింపుల కేసులో మహిళా ఉద్యోగి వీడియోస్ తో సాక్షాధారాలు కలెక్టర్ ముందు ఉంచిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. వేధింపులకు పాల్పడిన అధికారి గతంలో ఓ మంత్రి పీఏగా పనిచేయగా 2016లో జిల్లాకు వచ్చి ఇక్కడే తిష్ట వేశారు. ఈయనకు బదిలీ లేదు ఎమ్మెల్యే నమ్మిన బంటుగా ఎంతటి దుర్మార్గానికైనా పాల్పడడానికి ఎల్లవేళలా నిబద్ధుడై ఉంటాడని మంచి పేరుంది. ఈయనకు అదనంగా ఇతర శాఖల ఇన్చార్జిగా బాధ్యతలు కట్టబెట్టడం గమనార్హం.

**డబుల్ పంపిణీలో అడ్డగోలు అవినీతి....**



చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు అప్పటి ఎంపీ కవిత కెసిఆర్ తో కొట్లాడు జీవన్ రెడ్డి రాజకీయ పర్పత్తిని తగ్గించడం కోసం 2వేల 4 వందల ఇండ్లను మంజూరు చేసి నిర్మాణం చేపట్టింది. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న సంజయ్ కుమార్ 4000 డబుల్ ఇండ్ల పంపిణీ లో తీవ్రమైన అవకతవకలకు పాల్పడినట్లు అనేక సందర్భాల్లో రుజువైంది. అధికారులు ఎమ్మెల్యే అనుచరులు కలిసి దాదాపు నిరుపేదల వద్ద రూ కోటి రూపాయలు మూటగట్టినట్లు అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. పూర్తిస్థాయిలో విచారణ జరగకుండా ఫైల్ పక్కన పడేశారు.


జిల్లా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎమ్మెల్యే కరప్షన్ అధికారులతో నింపేశారు. ప్రభుత్వ శాఖాధిపతుల్లో కొందరు దాదాపు 15 ఏళ్లుగా బదిలీ లేకుండా ఎమ్మెల్యేని మేనేజ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు కూడా పాటించని స్థాయికి ఎదిగారు. పొలిటికల్ అండ చూసుకొని కిందిస్థాయి మహిళా అధికారులను వేధించడంలో కూడా పురోగతి సాధించారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ అత్యంత అవినీతిమయమైన రెవెన్యూ శాఖ లో కొందరు తాసిల్దారులు బహిరంగంగా చేతులు చావడం ఆందోళన కలిగించే అంశం. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అధికార యంత్రాంగాన్ని నియంత్రించడంలో ముందున్నారు. అలాగే చెప్పినట్టు వినని అధికారులకు అల్టిమేట్ జారీ చేసి తమ దారికి తెచ్చుకున్న సంఘటనలు అనేక ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది అధికారులు ప్రజల కోసం పనిచేయలేక ఎమ్మెల్యే ఉచ్చులో ఇరుక్కుని నలిగిపోతున్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పొలిటిషన్ల మధ్య ఎంతమంది కలెక్టర్ లు వచ్చిన ఇలాంటి ఫలితాలు వస్తాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మదమెక్కిన రాజకీయ వ్యవస్థ అధికార యంత్రాంగాన్ని న్యాయస్థానాలను తప్పుతోవ పట్టిస్తున్నాయి. పొలిటిషన్లు అందిన కాడికి దోచుకునే ప్రయత్నంలో బ్యూరోక్రాట్స్ ను కంట్రోల్ చేస్తున్నారు. ప్రజల కోసం పని చేయలేక ఐఏఎస్ లు రాజకీయ ఉచ్చులో ఇరుక్కుని నలుగుతున్నారు.

**పైసలిస్తేనే ఫైలు ముడుతున్నరు..!**
**జనగణ గంగాధర్**

తాసిల్దార్ కార్యాలయాల్లో పైసలు ఇస్తేనే ఫైలు మూడుతున్నారు. ఆర్ ఐ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు ప్రతి చిన్న పనికి పైసలు అడుగుతున్నారు. కులం ఆదాయం సర్టిఫికెట్ల కూడా చేయి సాపుతున్నారు. భయం లేదు బాధ్యత లేదు విచ్చలవిడి అయిపోయింది.

### పబ్లిక్ సమస్యలు పక్కన పడేస్తే ఎలా..?

**తాటిపర్తి జీవన్ రెడ్డి.. మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు**




ఫేవరిసం చేస్తే చేసుకోండి.. కానీ పబ్లిక్ సమస్యలు పట్టించుకోవాలి. చిన్న చిన్న సమస్యలు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. రోడ్డుకు అడ్డంగా ఇల్లు కడితే పట్టించుకోకపోతే ఎలా. మున్సిపాలిటీలో జరగని అక్రమం లేదు.. అడ్డుకునే అధికారి లేడు. కలెక్టర్కు చెప్పినా ప్రయోజనం లేదు. పొలిటికల్ టూరిజం వల్ల సర్వీస్ కు మచ్చ తెచ్చుకోవడం విచారకరం. పబ్లిక్ సర్వెంట్లుగా విధుల్లో చేరి ప్రజలకు మేలు చేయకపోతే సహించేది లేదు.

### వినతిపత్రం ఇస్తే చెత్త బుట్ట దాఖలే..!

**మాజీ కౌన్సిలర్ హనుమల్ల జయశ్రీ**

కలెక్టర్ గారికి దాదాపు 60 నుంచి 70 వినతి పత్రాలు ఇచ్చాను. ఏ ఒక్క సమస్యకు పరిష్కారం ఇవ్వలేదు. పట్టణంలోని రైతు బజార్ దళారులతో నిండిపోయింది. రైతులు రోడ్డు మీద కూరగాయలు అమ్ముకుంటున్నారు. కమిషనర్ స్థాయి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదు. మున్సిపాలిటీలో చెత్త మోసే వాహనాలు ఎత్తుకెళ్లారు. వీటిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోలే. డీజిల్ వినియోగంలో అడ్డగోలు దోపిడీ జరుగుతుంది ఫిర్యాదు చేసిన విచారణ లేదు. వార్డుల్లో తాగునీటి పైపులు లీకై నీరు కలుషితం అవుతుంది. కలెక్టర్ కమిషనర్ ఎవరు పట్టించుకోరు.. ఇదంతా నిర్లక్ష్యం కాదా?



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787